
# పరమ పూజ్య గురుదేవులకు సంపూర్ణ సమర్పణ చేసుకుందాం




గాయత్రీ తీర్థ్, శాంతికుంజ్ హరిద్వార్


సంకలన : డా.యెమ్. శ్రీరామకృష్ణ Msc.Phd

# పరమ పూజ్య గురుదేవులకు సంపూర్ణ సమర్పణ చేసుకుందాం

ప్రథమ ముద్రణ : 2000 ప్రతులు
2008 గురుపూర్ణిమ

మూల్యము : అమూల్యము

అక్షర కూర్పు : Smt.Lakshmi Rajgopal, v. Shiva chandana

Few images taken from Gayatri Chitravali.

ముద్రణ :

# పరమ పూజ్య గురుదేవులకు సంపూర్ణ సమర్పణ చేసుకుందాం

దేవత్వమును వికసింపచేసుకోండి - కాలనేములు కాకండి - 5

పరమపూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ట, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్య జన్మ శతాబ్దీసమారోహము - 13

గాయత్రీ మంత్రము - చాలీసా - చిత్రావళి - 20

సంకలన : డా.యెమ్. శ్రీరామకృష్ణ Msc.Phd

Global Head Quarters : **GAYATRI TEERTH**
Shanntikunj, Haridwar, Pin- 249411
Phones: (01334)2460866, 2461955, 2460309
Phones: (01334) 2460866 E-mail : shail@del2vsnl.net.in

website : www.gayatripariwar.org, www.awgp.org, www.dsvv.org



## పూజ్య గురుదేవుల నినాదములు

**1. 21వ శతాబ్ది – ఉజ్వల భవిష్యత్తు.**

21-12-2012 అనే సంపూర్ణ వినాశనాన్ని నేను ఆపివేశాను అనే గ్యారెంటీ.

**2. విచారక్రాంతిని తీసుకువచ్చుట**

ఆత్మ విస్మృతి నుండి మేలుకుని అఖండచేతనత్వంలో భాగంగా జీవించుట

---



## పూజ్య గురుదేవుల ఆశ్వాసన

**1. మనమందరమూ దేవతలము**

రాముని వానరులవలే, కృష్ణుని గోపబాలురవలే

**2. అవరోధాలన్నింటినీ తొలగించేశాను.**

పేరు ప్రతిష్టలు తెచ్చుకోండి, ప్రపంచ అధినేతలు కండి, సింహాసనాన్ని అధిరోహించండి.

**3. మీ వ్యక్తిగత–సామాజిక బాధ్యతలు, శారీరక–మానసిక కష్టాలను నేను చూసుకుంటాను.**

మీరు నిశ్చింతగా, పూర్ణ సమర్పణా భావంతో నా పనిచేయండి.

---

## పూజ్య గురుదేవుల హెచ్చరిక



**1. కాలనేములు కాకండి, అహంకరించకండి.**

అన్నీ తెలిసినా మీరు సక్రియము కాకపోతే, నా ఎంత సమర్ధవంత సంతానము దారి తప్పింది అని బాధపడగలను కానీ, నేను సవరించలేను.

**2. నోటితో "కరిష్యేవచనం తవ" అని అనటం కాదు, ఆచరణలో చూపించండి.**

అర్జునుడికే శ్రీకృష్ణుడు "నీవు చేయవలసింది చెప్పాను, తరువాత నీ ఇష్టం."–
"యథేచ్ఛసి తథాకురు" అన్నాడు.

---

*దేవత్వమును వికసింప చేసుకోండి – కాలనేములు కాకండి,*
*20 క్రాంతిధర్మి సాహిత్యములను చదవండి.*

# దేవత్వమును వికసింపచేసుకోండి - కాలనేములు కాకండి

పరమపూజ్య గురుదేవులు, మానవజాతి చేతనత్వాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెయ్యటానికి అందజేసిన క్రియాకలాపాల కోసం, మనమందరమూ అహంకార వ్యక్తిత్వాన్ని పూర్తి సమర్పణ చేసుకోవాలి.

*పరమపూజ్య గురుదేవుల అమృతవాణి*

*గురుపూర్ణిమ పర్వం - 1986*

# దేవత్వమును వికసింపచేసుకోండి - కాలనేములు కాకండి

> పరమపూజ్య గురుదేవుల ప్రస్తుత ప్రవచనము, సూక్ష్మీకరణ సాధన అయిన వెంటనే, సాధారణ జనసమూహాల మధ్య పర్వదినముల నాడు ఇచ్చిన ఉద్బోధనములలో, చివరిది మరియూ అత్యంత మహత్వపూర్ణమైనది. 1986 గురుపూర్ణిమ తరువాత ఆయన శాంతికుంజ్ యొక్క ముఖ్యప్రవచన వేదికను ఎప్పుడూ అలంకరించలేదు. 1995 వసంతపంచమి యొక్క పర్వవేళలో ఈ అమృతధారను అవగాహన చేసుకుని ప్రతివొక్కరమూ ఆత్మసమీక్ష చేసుకొనుటకు ప్రయత్నిద్దాము.

గాయత్రి మంత్రము నాతో పాటు ఉచ్చరించండి -

**ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్.**

దేవియో ఔర్ భాయియో,

చాలా పురాతనమైన సంఘటన ఇది. రావణాసురుడు సీతను అపహరించుకుని వెళ్ళిపోయిన తరువాత అందరికి వచ్చిన సమస్య ఏమిటంటే దీనిని ఎలా ఎదుర్కోవాలి? రావణాసురుడితో యుద్ధము ఎలా చెయ్యాలి? చాలామంది మనుష్యులున్నారు, రాజులు, మహరాజులు కూడా ఉన్నారు, కాని ఎవరికీ రావణాసురుడితో యుద్ధము చేసే సాహసము లేదు. ఎవరు తమ ప్రాణాలను పణంగా పెట్టుకుంటారు? ఎవరు కష్టాలలో ఇరుక్కుంటారు? అందువల్ల ఎవరూ ముందుకు రాలేదు. రాములవారు అడిగారు, ఎవరూ నాకు యుద్ధములో తోడ్పడరా? అప్పుడేమయ్యింది? దేవతలందరూ కలిసి ఆలోచించుకుని ఇలా అన్నారు. దైవకార్యములో మనము తప్పక సహాయపడాలి. సుగ్రీవుని సేనలో - హనుమంతుని సేనలో చేరి రావణాసురిడితో జరిగే యుద్ధంలో తోడ్పడాలి. దేవతలు వానరుల రూపం ధరించారు, ఎలుగుబంట్ల రూపం ధరించారు. రావణాసురుడు ఎక్కడ? కోతులు ఎక్కడ? వీరిరువురికీ ఏ విధమైన పోలికా లేదు. కానీ వీరు యుద్ధానికి సన్నద్ధులయ్యారు, ఎందువలన? ఎందువల్లనంటే, వీరు దేవతలు కనుక. వీరు దేవతలు కాకపోతే! ఎలుగుబంట్లు, కోతులే అయివుంటే చెట్ల మీద ఆ కొమ్మ మీదకీ, ఈ కొమ్మ మీదకీ ఎగురుతూ ఉండేవారు. పిల్లల్ని పుట్టిస్తూ ఉండేవారు. లేక ఇంకేవో పనులు చేస్తూ ఉండేవారు. కానీ సీతను విడిపించటానికి, రామరాజ్య స్థాపనకి, లంకను ఛిన్నాభిన్నం చేయటం లాంటి పనులు ఎలా చేయగలిగేవారు? కానీ వీరు ఇవి చేశారు. ఈనాడు ఇక్కడ సమావేశమైన మిమ్మల్నందరినీ కూడా ఆనాటి కోతులూ, ఎలుగుబంట్ల రూపంలో ఉన్న దేవతల వలే చూస్తున్నాను. ఈనాడు మళ్ళీ అటువంటి చారిత్రాత్మిక సంఘటన యొక్క పునరావృత్తి కాబోతోంది. మీరందరూ

దేవతలే. ఏకాంతంలో మీరు శాంత మనఃస్థితిలో ఉన్నప్పుడు, ఒంటరిగా ఉన్నప్పుడు, మీ అంతఃకరణంలో చూసుకోండి, మీరు ఎలుగుబంట్లా, కోతులా లేక దేవతలా? నిజానికి మీరు దేవతలే. **దేవతలు కాకుండా కష్టకాలంలో ఇంకెవరూ ఆదుకోలేరు. దేవతలే సహాయపడగలరు.** మీ అందరితోనూ నేను ఒక్క మాట చెప్పదలచుకున్నాను. అవసరమైనప్పుడు మీరు ఈ మాటలు గుర్తుచేసుకోండి - గురుపూర్ణిమనాడు గురువుగారు మాతో ఇలా అన్నారు. మాలో దేవత కూర్చుని ఉన్నాడు - దేవత విరాజమానమై ఉన్నాడు. దేవతలు ఏ పని చేస్తారో, ఏ పని చెయ్యటానికి వారి జీవితాన్ని వినియోగిస్తారో, దేనికొరకు వారు పురుషార్థములు చేస్తారో, ఆ పురుషార్థములే మాకు అప్పచెప్పారు. ఈ ఒక్క మాట నేను మీతో చెప్పవలసి ఉన్నది.

రెండవది చెప్పవలసినది ఏమిటంటే, మహాభారతము జరిగినప్పుడు అర్జునుడు ఏమన్నాడంటే, మేము పంచపాండవులమే కద, మరి కౌరవులు వందమంది, అంతేకాక వారి దగ్గర విశాలసేన ఉన్నది. మా వద్ద సేన లేదు. ఉంటే ఐదో యాభైమందో ఉన్నారు. ఇంక ఇటువంటప్పుడు యుద్ధమేమి చెయ్యగలము? తప్పనిసరిగా మేమందరమూ చంపివేయబడతాము. అందువల్ల అతడు మళ్ళీ మళ్ళీ యుద్ధము చెయ్యటానికి ఒప్పుకోకుండా ఏమి చెప్పేవాడంటే, మహానుభావా మమ్మల్ని యుద్ధము చెయ్యమనకు. మాకు ఇందులో గెలుపు లభించదు. మీరే చెప్పండి, వీరితో యుద్ధము చేసి మేము సఫలత ఎలా పొందగలము? అప్పుడు భగవంతుడు అతనితో ఇలా అన్నాడు. చూడు అర్జునా! నేను వీరందరినీ ఎప్పుడో చంపేశాను. నీకు సుసజ్జితమైన సింహాసనము ఏర్పరిచాను. మీరు ఐదుగురూ సింహాసనము ఎక్కి రాజ్యము చెయ్యటమే మిగిలివున్నది. దీనికొరకు నేను ఇదివరకే చంపేసిన జీవచ్ఛవాలైన కౌరవులను నువ్వు చంపవలసి ఉన్నది. వీరు మృతప్రాయులే. నీవు కేవలం బాణాలను వదలాలి. అదేవిధంగా ఈ సంధికాలంలో నా పనిని నేను పూర్తిచేసేశాను. యుగాన్ని మార్చటానికి సంబంధించిన మహత్వపూర్ణ కార్యాలను నెరవేర్చిన పేరు మాత్రమే మీరు తీసుకోవలసివున్నది. ఎవరిని గెలవాలి ఎవరితో ఓడాలి? ఎవరితోనూ ఓడవలసిన అవసరము లేదు . ఎవరిమీద గెలవవలసిన అవసరము లేదు. ఎవర్నీ చంపవల్సిన పని లేదు. ఏ విధమైన పురుషార్థమూ చెయ్యవలసిన అవసరం లేదు. మీరు విజయులన్న శ్రేయస్సు పొందవలసి ఉన్నది. మీరు ఆ శ్రేయ, సౌభాగ్యాలనే పొందండి. అర్జునుడు దానినే పొందాడు. దానికి ముందు అతను ఎక్కువ వాదిస్తూ, నాకు పెళ్ళాం పిల్లలు ఉన్నారు, నా పనిలో నష్టము వస్తుంది, అది జరుగుతుంది, ఇది జరుగుతుంది, నాకు సమయం లేదు అంటున్నప్పుడు, కృష్ణుడు విసుగెత్తి ఒకే ఆజ్ఞ ఇచ్చాడు - '' తస్మాత్ యుద్ధాయ యుజ్జస్వ''. యుద్ధం చెయ్యి. లేనిపోని వంకలు పెట్టకు. మరి నా గతి ఏమిటి? అని అడిగినప్పుడు శ్రీకృష్ణుడు అన్నాడు-నీ బాధ్యత నేను తీసుకుంటున్నాను, నీవు యుద్ధం చెయ్యి.

మిత్రులారా, ఈనాడు గురుపూర్ణిమ. మీలోని ప్రతీ దేవత యొక్క బాధ్యత నేను స్వయంగా తీసుకుంటున్నాను. దేవతలు - ఎలుగుబంట్లు, కోతులుగా దైవకార్యము కొరకు ముందుకు వచ్చినప్పుడు వెనకాతల వారి ఇళ్ళు, పెళ్ళాం పిల్లలు ఉండిపోయారు. కుటుంబం ఉండిపోయింది. భగవంతుడే వారిని చూసుకున్నాడు. మీ ఇంటిని చూసుకోటానికి, వ్యాపారాలను చూసుకోవటానికి, మీ వ్యవసాయాన్ని చూసుకోవటానికి, పొలాలని చూసుకోవటానికి, వ్యాధిగ్రస్తులను చూసుకోటానికి నేనున్నాను. వారి బాధ్యత నాది. మీ బాధ్యతలన్నింటినీ నేను స్వీకరిస్తున్నాను. **మీరు నా పనిని చెయ్యండి, నేను మీ పనులను చేసిపెడతాను**. నేను మళ్ళీ మళ్ళీ మీకు నమ్మకంగా చెప్తున్నాను. నేను ఖచ్చితంగా మీ పనులను చేసి పెడతాను. తండ్రి పిల్లవాడియొక్క ప్రతీ పనిని చేసిపెడతాడు. పిల్లవాడు ఏమి అడిగితే తండ్రి అది ఇస్తాడు. టాఫీ అడిగితే టాఫీ ఇస్తాడు, గిలక అడిగితే గిలక ఇస్తాడు. నీవు చిన్న పిల్లవాడివి కనుక ఇవే అడుగుతున్నావు. శాంతికుంజ్‌కి రాగానే ఇవే అడుగుతావు. నాయనలారా! ఇకనుంచి ఏమి చెప్పాలన్నా రాసి ఇచ్చేయండి. రాసినా, చెప్పినా ఒక్కటే. వాటి అన్నింటికి నా జవాబు విని నోట్ చేసుకోండి. ఇళ్ళకి వెళ్ళాక అందరికీ చెప్పండి. ఇరవై నాలుగు పురశ్చరణల ద్వారా సంపాదించిన పుణ్యము, గత మూడు సంవత్సరాల ఏకాంతంలో చేసిన మౌనసాధన ద్వారా ఏకత్రితమైన పుణ్య సంపదలో మన అందరికీ వాటా ఉంటుందని గురుదేవులు ఆశ్వాసన ఇచ్చారు అని చెప్పండి. తల్లి కడుపులోకి బిడ్డరాగానే తండ్రి ఆస్తి మీద అతనికి హక్కు ఏర్పడుతుంది. ఇదేవిధంగా నా యొక్క ఆర్జనలో కూడా మీ హక్కు ఉన్నది. **ప్రార్థించవద్దు, నివేదనలు చెయ్యవద్దు, అడుక్కోకండి, వరదానాలు అడుక్కోకండి. మీ హక్కు అడగండి. మేము మీ పని చేస్తున్నాము మీరు మా హక్కు ఇవ్వాలి.** మీకు అనారోగ్యము ఉన్నదా? మీకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? నేను మీకు ఆరోగ్యాన్ని ఇస్తాను. నేను వాటిని దూరం చేస్తాను. మీరు దెబ్బలాటలలో ఇరుక్కున్నారా?

వాటిలో కూడా నేను మీకు సహాయపడతాను. మీ మీద కష్టాలు వస్తే నేను షీల్డ్ అయి (డాలు వలె) వాటిని అడ్డుకుంటాను..

శ్రీకృష్ణుడు, అర్జునుడి రథాన్ని నడిపాడు. నేను మీ రథాన్ని నడుపుతాను. ఏ రథాన్ని? మీ వ్యాపారము యొక్క రథాన్ని, మీ ఉద్యోగము యొక్క రథాన్ని, మీ క్రియాకలాపాల రథాన్ని, మీ శరీరము యొక్క రథాన్ని, మీ ఇంటి - కుటుంబము యొక్క రథాన్ని. ఇది నా వాగ్దానం. కానీ దీనితోపాటు ఇంకో మాట మీకు చెప్తున్నాను, మీరు నా మార్గానికి రండి, కలిసి పని చేద్దాం, నా భుజాలతో మీ భుజాలని కలపండి. దీనివల్ల మీరు ఏమీ నష్టపోరు. మీరు ఖచ్చితంగా ఇది నమ్మండి. మీకు అడ్డు వచ్చే వాళ్ళని నేను ఎప్పుడో తొలగించేశాను. మీకొరకు విజయమాల గ్రుచ్చి తయారుగావుంచాను. పంచ పాండవులకు కూడా ఈ విధంగానే విజయమాలలు తయారుగా ఉంచబడినవి. కేవలము వారు మెడలో వేసుకోవటమే తరువాయి. అదేవిధంగా మీకు కూడా మాలలు తయారుగా ఉన్నాయి. మీరు వాటిని వేసుకుని శ్రేయసౌభాగ్యాలు పొందటమే తరువాయి. రాబోయే ఈ నవయుగ క్రమములో మీరు భాగస్వాములౌతే పేరు మీకేగా లభిస్తుంది. ఐతే గురూజీ! మా పెళ్ళాం పిల్లల సంగతి ఏమిటి? నాయనా! అది నా బాధ్యత. వారికి ఆరోగ్యం బాగాలేకపోతే, నేను వారికి ఆరోగ్యాన్ని ఇస్తాను. వ్యాపారంలో నష్టం వస్తే ఆ నష్టాన్ని నేను పూర్తి చేస్తానని గ్యారెంటీ ఇస్తున్నాను. నీ వ్యాపారంలో వచ్చే నష్టాన్ని నీవు ఇప్పుడే, శాంతికుంజ్ నుండే వసూలు చేసుకోదలుచుకుంటే సరే. కాని పిల్లవాడు పెరిగి పెద్దవాడైతే వాడికి పెద్ద బాధ్యతలు ఇవ్వబడతాయి. చిన్నవాడికి అవి ఇవ్వబడవు. ఇప్పుడు మీరు యువకులు. ఇప్పుడు నాకు ఎవ్వరూ పిల్లల వలె కనిపించటంలేదు. అందరూ యువావస్థకి చేరుకున్నారు. ఇప్పుడు నేను మీ అందరికీ తగిన పని ఇస్తాను. అంతేకాక నా దగ్గర ఏమి మిగిలి ఉన్నదో అంతా మీకు పంచేస్తాను. కానీ గురువుగారు! మీరు వెళ్ళిపోతున్నప్పుడు మీ ఆర్జనంతా మీతో తీసుకెళ్ళిపోతారా? నాయనా! నేను అది చెయ్యను. మీరు ఖచ్చితంగా విశ్వసించండి, నా సంపాదనంతా మీకు ఇచ్చి వెళ్తాను. ఆ సంపాదన పుణ్యమైనది కావచ్చు, సాంసారికమైనది కావచ్చు లేక ఆధ్యాత్మికమైనది కావచ్చు, అన్ని సంపాదనల్లోనూ మీకు భాగముంటుంది.

మిత్రులారా, నేను జీవితమంతా ఇస్తూనే ఉన్నాను. తాతముత్తాతల నుండీ రెండువేల భీగా (ఎకరాలు) భూమి లభించింది. అదంతా ఇచ్చేశాను. నా భార్య నగలన్నీ కూడా దానంగా ఇచ్చేశాను. పిల్లల కిడ్డీ బ్యాంకులో డబ్బు కూడా నేను ఇచ్చేసాను. ఇంక ఇప్పుడు మీ దగ్గర ఇంకా ఏదైనా ధనము ఉన్నదా అని మీరు అడగవచ్చు? లేదు నాయనా, ధనము పేరిట నా వద్ద ఒక్క నయాపైసాలోని లక్షవవంతు కూడా నా దగ్గరలేదు. గురువుగారు దగ్గర ఏముంది అని మీరు వెతకదలుచుకుంటే లేక చనిపోయిన తరువాత తెల్సుకోదలుచుకుంటే మీకు శాంతికుంజ్‌లో ఒక ఋషి ఉండేవాడని, అక్కడ రొట్టెలు తింటూ రోజల్లా ఇరవై నాలుగు గంటలు పని చేసేవాడని తెలుస్తుంది. నాయనా! ధనము పేరిట నావద్ద ఏమీ లేదు, అయినా నా వద్ద సంపత్తి ఉన్నది, అదే నా దగ్గర లేకపోతే నేను ఇంత పెద్ద పెద్ద మాటలు ఎందుకంటాను? **మొదటిది తపస్సు అనే సంపత్తి.** దేనినైతే సామాన్య స్థాయిదని చెప్తానో, దానిద్వారా నేను మీ కష్టాలను, ఆపదలను నివారించగలుగుతున్నాను. **రెండవ సంపత్తి ద్వారా నేను మిమ్మల్నందర్నీ విశ్వనేతలుగా తయారు చేయదలిచాను.** భగవంతుడు నన్ను నేతగా పంపించాడు. చాణక్యుడిని నేతగానే పంపించాడు. అతడు నలందా విశ్వవిద్యాలయము యొక్క డీన్. అబ్రహం లింకన్‌ని, వాషింగ్టన్‌ని, గార్ఫీల్డ్‌నీ నేతలుగానే పంపించాడు. వినోబాని కూడా నేతగానే పంపించాడు. నేను కూడా మీలో ప్రతివొక్కరినీ నేతగా మార్చదలుచుకున్నాను. నేతలుగా తయారుచేయటమే నా కోరిక. మీ కోరికలు ఏమిటో అవి నాకు తెలియవచ్చు లేక తెలియకపోవచ్చు. అందువల్ల వాటిని రాసి ఇచ్చేయండి. నాకు రోజువారి క్రమమున్నది. నేను కూర్చున్నప్పుడు మీరు రాసి ఇచ్చినవన్నీ చూసుకుంటూవుంటాను. రాత్రిక్రమములో పూజా-ఉపాసన చేసుకుంటాను. పొద్దున నుంచి మధ్యాహ్నం వరకు రాబోయే ఇరవై సంవత్సరాల వరకు అఖండజ్యోతి నిరంతరము వచ్చేటట్టుగా రచనలు వ్రాసుకుంటూ ఉంటాను. ఇరవై సంవత్సరాల వరకు నేను వ్రాసిన వ్యాసాలు మరియు వ్రాయదలచిన పుస్తకాలన్నీ నేను వ్రాసివుంచుతాను. ఈ యుగసంధి సమాప్తమై రెండు వేల సంవత్సరం వచ్చినప్పటికి మీకు ఏమి అనుభవంలోకి వస్తుందంటే, గురువుగారు వ్రాసి ఉంచిన రచనల ధోరణిలో ఏమీ తేడా రాలేదు, ఆయన వాణిలో ఏ మార్పు రాలేదు, ఆయన అక్షరాలలో ఏ తేడా రాలేదు. ఆయన పుస్తకాలలో కాని, పత్రికలలో కాని ఏ మార్పు లేదు. మిషన్‌లో ఏ తేడా రాలేదు, రాదు కూడా. మధ్యాహ్నం తరువాత నేను వచ్చినవాళ్ళతో కలిసే కార్యక్రమం కూడా ఈ మధ్యనే మొదలుపెట్టాను. ఐదునుండి ఇరవైఐదుమంది దాకా వ్యక్తులను ఒక సమూహంగా పైకి పిలిపించుకుంటున్నాను కూడా. ఇది మధ్యాహ్నం నుండీ సాయంత్రం వరకు నా కార్యక్రమం. మీరు ఇక్కడికి వచ్చినప్పుడు చాలా ముఖ్యమైన పని ఉంటే ఈవిధంగా

నన్ను కలవవచ్చు. ప్రాపంచికమైన ఇబ్బందులు ఉంటే మాతాజీని కలవండి. వీటి బాధ్యత నేను మాతాజీకి అప్పచెప్పాను. ప్రపంచంలో మీకు ఉన్న కష్టాలన్నీ మాతాజీకి చెప్పుకోండి. ఆధ్యాత్మికమైన విషయము లేక కొంచెం పైకి లేవాలని, సమాజము కొరకు ఏదైనా పెద్ద అడుగువేయదలచుకుంటే నా దగ్గరకు రండి. **పెద్ద అడుగు వెయ్యదలచుకోలేదు, మీ బాధల గురించి మాత్రమే చెప్పదలచుకుంటే మాతాజీతో చెప్పండి. ఏదైనా పెద్ద అడుగు వెయ్యదలచుకుంటే నా దగ్గరకు రండి. మీరు పెద్ద అడుగు వెయ్యటానికి నేను సహాయపడతాను. ఈ ప్రపంచంలో నేను పెద్ద పెద్ద అడుగులు వేశాను, మిమ్మల్ని కూడా పెద్ద పెద్ద అడుగులు వెయ్యమని చెప్తున్నాను.** ఈ రెండు విషయాలు మీరు గుర్తుంచుకోండి.

ఇంకొక మాట, నా మాటలకు సాక్ష్యముగా విశ్వములోని అతి పెద్ద భవిష్యవక్త వందల సంవత్సరాల క్రిందట చెప్పిన మాటలు చెప్తున్నాను. ప్రపంచంలో చేతులు చూసి చెప్పే భవిష్యవక్తలు చాలామంది ఉన్నారు. వారు నీ పెళ్ళి ఎప్పుడౌతుంది, నీకు డబ్బులు ఎప్పుడు అందుతాయి, ఎప్పుడు ఏమవుతుందో, ఎలా అవుతుందో చెప్తుంటారు. ఇదేవిధంగా జాతకాలు రాసేవారు కూడా చాలామంది ఉంటారు. కానీ, ప్రపంచం యొక్క రాజనీతి గురించి భవిష్యవాణి చెప్పగలిగిన ఒకే ఒక వ్యక్తి ఉన్నాడు. ఇప్పటికి ఆయన ఎనిమిది వందల భవిష్యవాణులు నిజమయ్యాయి. సుమారు వెయ్యి సంవత్సరాల క్రిందట ఆయన జన్మించాడు. ఆయన పేరు నోస్ట్రడామస్. ఆయన చెప్పిన భవిష్యవాణులన్నీ నూటికి నూరుపాళ్ళు నిజమయ్యాయి. నోస్ట్రడామస్ పుట్టినప్పుడు బ్రిటన్ అన్నది లేనే లేదు. స్కాట్‌లాండ్ ఉండేది. ఐర్లాండ్ ఉండేది. ఇంగ్లాండ్ ఉండేది కానీ బ్రిటన్ లేదు. కానీ ఆయన తన భవిష్యవాణిలో బ్రిటన్ ఏర్పడుతుందనీ, ఇన్ని రోజులు రాజ్యం చేస్తుందని, మరియు 1942వ సంవత్సరంలో దీని సామ్రాజ్య పతనము మొదలవుతుందని, అప్పుడు దీనిలో విస్తరింపబడి ఉన్న రాజ్యమండలమంతా నష్టమవుతుందని చెప్పాడు. ఇవన్నీ అక్షరసత్యాలే కదా? ఇది ఉదాహరణకి మాత్రమే చెప్పాను. అతని ఇటువంటి భవిష్యవాణులన్నీ కవితలుగా ఒక పుస్తక రూపంలో అచ్చువేయబడినవి. ఫ్రాన్స్ రాష్ట్రపతి ఫ్రాంకోయిస్ మిటరాండ్(1981-1995) గారు ఈ పుస్తకాన్ని తన తల దగ్గర పెట్టుకుని పడుకునేవారు. కవితలుగా ఉన్న ఈ పుస్తకం మీద వేలాదిమంది వివరణలు వ్రాసారు. ఆయన హిందుస్థాన్ గురించి చెప్పిన భవిష్యవాణులు మీరు రానున్న అఖండజ్యోతి పత్రికలో చదవబోతున్నారు. ఆయన భవిష్యవాణి ఏమిటంటే - హిందుస్థాన్ యొక్క అధ్యాత్మము మరియు పాశ్చాత్యుల తత్త్వ విజ్ఞానము ఇవి రెండు కలిసిపోతాయి. పాశ్చాత్యుల భౌతిక విజ్ఞానము మరియు మన యొక్క ఆధ్యాత్మికత కలిసిపోతాయి. రష్యా, హిందుస్థాన్ కలిసిపోతాయి. చైనా, అమెరికాల మధ్య యుద్ధం జరుగుతుంది - మొదలగు అనేక భవిష్యవాణులు ఉన్నాయి. ఇన్ని భవిష్యవాణులలో మీకు ఉపయోగపడేది ఒక్కటే. హిందుస్థాన్ నేడు అమెరికా చేస్తున్నట్టు విశ్వనేతృత్వం వహిస్తుంది. అమెరికా బాంబులు తయారు చేసుకున్నా, ఛాలెంజర్స్ తయారు చేసుకున్నా, స్టార్-వార్‌ల ప్రణాళికలు వేసుకున్నా, **భవిష్యత్తులో భారతదేశమే విశ్వనేతృత్వము వహిస్తుంది. విశ్వనేతృత్వం వహించటానికి హిందుస్థాన్‌కి చాలా గొప్ప కార్యకూరులు కావాలి. గొప్ప శక్తి సామర్థ్యము గల వ్యక్తులు కావాలి. గొప్ప శూరవీరులు, యుద్ధము చేయగలిగేవారు కావాలి. గొప్ప ఇంజనీర్లు కావాలి. గొప్ప గొప్ప సామర్థ్యము గల వ్యక్తులు కావాలి. దీనికొరకే నా ప్రయత్నాలన్నీ. నాయనా, నీలో యోగ్యత లేకపోతే దానిని నేను ఇస్తాను. నీ పొలాలు గట్రాల బాధ్యతలు మాత్రమే నేను తీసుకోవటం లేదు. నీవు విశ్వనేతృత్వం వహించటానికి సామర్థ్యం కూడా నేనే ఇస్తాను.**

ఇక్కడ నేను నలందా విశ్వవిద్యాలయము లాగా నేతలను తయారుచేసే విద్యాలయమును ఏర్పరచాను. చాణక్యుడు చదువు చెప్పే నలందా విశ్వవిద్యాలయములో, ఒకేసారి పదివేలమంది విద్యార్థులు చదువుకునేవారు. నాకు కూడా అలాగే పదివేలమంది విద్యార్థులకు ఒకేసారి విద్య నేర్పించాలని ఉంది. కానీ ఇక్కడ అంతమంది పట్టరే! నిన్నమొన్నటివరకు ఇక్కడ రెండువేల ఎనిమిది వందలమంది ఉండేవారు. ఇప్పుడు నాలుగువేలమంది అయ్యారు. ఉన్న జాగాలో ఎంత కుక్కినా నాలుగువేలమంది కంటే ఎక్కువ పట్టరు. కానీ నా మనస్సు లోని కోరిక ఏమిటంటే చాణక్యుడు ఏవిధంగా పదివేలమందికి పాఠాలు చెప్పి వారిని హిందుస్థాన్‌లోనూ, ప్రపంచమంతటా పంపించేవాడో అలాగే ఇక్కడ కూడా జరగాలి. ఆయనే చంద్రగుప్తుడ్ని చక్రవర్తిగా చేశాడు. నా కోరిక కూడా ఇటువంటి అనేకమంది నేతలను తయారుచేయాలని. కానీ చేయలేను. ఎందువల్లనంటే స్థాన అభావమున్నది కనుక. అలాంటప్పుడు చదువు చెప్పలేను కదా! మరి నా ప్రణాళికేమిటి? ఒక క్రొత్త స్కీమ్ ఉంది. ఈ గురుపూర్ణిమనాడు దాని గురించి మీకు చెప్పాలి. అదేమిటంటే ప్రజ్ఞావిద్యాలయము ఇక్కడే నడుస్తుంది. ఎందుకంటే కేంద్రము ఇదే కద. శక్తి యొక్క ఉద్భవము ఇక్కడనుంచే జరుగుతుంది. జెనరేటర్ ఇక్కడే పెట్టబడుతుంది. కానీ అనేకచోట్ల ప్రజ్ఞాపాఠశాలలను

మనం స్థాపించాలి. ఇందుకొరకు ఇక్కడున్న మీ అందరికీ ఒక పని అప్పగిస్తున్నాను. ఒక నెలరోజులు పాఠ్యక్రమము గల ప్రజ్ఞాపాఠశాలలు ఇక్కడే జరుగుతాయి, కానీ పదిహేనురోజుల పాఠ్యక్రమము గల పాఠశాలలు మన కార్యక్షేత్రాలలో, శక్తిపీఠాలలో జరుగుతాయి. ఇక్కడ ఉత్తీర్ణులైనవారికి పెద్దసైజు ప్రమాణపత్రము ఇవ్వబడుతుంది. కానీ అక్కడ ఉత్తీర్ణులైనవారికి చిన్నసైజు ప్రమాణపత్రము ఇవ్వబడుతుంది. పరీక్షలు అక్కడా నిర్వహింపబడతాయి. అక్కడ కూడా నేను నేతలను తయారుచేస్తాను. **మిమ్మల్ని నేను హిందుస్థాన్ యొక్కే కాదు సంపూర్ణ విశ్వము యొక్క నేతలుగా తయారుచేయదలచుకున్నాను. హిందుస్థాన్‌లో నేను పది-పది గ్రామాల సమూహాలను ఏర్పరచి వీటికి ఒక వ్యక్తిని బాధ్యత వహించమని కోరాను, అక్కడ ప్రజ్ఞాపాఠశాలలు నడుపమని అడుగుతున్నాను.** క్రిందటి సంవత్సరం నా మాటమీద మీలొ కొంతమంది యజ్ఞాలు చేశారు, కొంతమంది శక్తిపీఠాలు స్థాపించారు, ఇంకొందరు ఇంకేదో చేశారు. ఈ విధంగా నేను చెప్పిన వేలాది కార్యక్రమాలు మీరు చేపట్టారు. ఈ సంవత్సరం మీరు ఈ నిర్ణయాన్ని తీసుకుని వెళ్ళండి - నేను ప్రజ్ఞాపాఠశాల స్థాపిస్తాను లేక ఇతరులకు ప్రజ్ఞాపాఠశాల నడపమని ప్రేరణ ఇస్తాను. ఈ పనిలో మీకు ఏ విధమైన అవరోధాలు రావు.

ఈ గురుపూర్ణిమ నుంచి మీరు ఒక పని చెయ్యండి. నిరంతరము మీరు దేవతలని అనుభూతి చెందండి. ఎలుగుబంట్లు, కోతుల డ్రెస్సు వేసుకున్నామనుకోండి. ఒకడు లాల్చీ వేసుకుని కూర్చున్నాడు, ఒకడు పంచ కట్టుకుని కూర్చున్నాడు, ఇంకొకడు కళ్ళజోడు పెట్టుకుని కూర్చున్నాడు, అందరూ ఏదో ఒకటి ధరించే ఉన్నారు. కానీ మీరు వాస్తవానికి దేవతలు. మీరు వాస్తవానికి ఒక విశేషమైన పని కొరకు, విశేషమైన ఉద్దేశ్యముతో ఒక విశేష ఆహ్వానం మీద మీరు పని చెయ్యటానికి వచ్చారు. ఇది మొదటి విషయం. రెండవది ఏమిటంటే, ప్రపంచంలోని, దుష్ప్రవృత్తులను తొలిగించి, సత్ప్రవృత్తులను అభివర్ధన చేయుట అత్యంత కష్టముతో కూడుకున్న పని అని మీకు అనిపిస్తోంది. దీనికి సంబంధించిన నోష్ట్రడామస్ యొక్క రాజనైతిక భవిష్యవాణి మీకు చెప్పాను కదా. ఇప్పుడు నా భవిష్యవాణి చెప్తున్నాను. నేను మీ శత్రువులందరినీ చంపేశాను, అడ్డంకులన్నీ తొలగించేశాను. వారందరూ జీవచ్ఛవాలే. మీ కొరకు శ్రేయసౌభాగ్యాలే మిగిల్చివుంచాను. మీకొరకు కిరీటము సిద్ధంగా వున్నది. గొప్పతనము సిద్ధంగా వున్నది. మీరు దానిని తీసుకోండి.

**నేడు నేను చెప్పదలుచుకున్న మూడవ విషయం ఏమిటంటే, ఈ సమాజానికీ, దేశానికీ, ప్రపంచానికీ ఒక లక్ష కార్యకర్తలను అందజేస్తాననే** సంకల్పము నెరవేర్చటానికి నలందా విశ్వవిద్యాలయము స్థాయిలో ఒక విశ్వవిద్యాలయమును స్థాపిస్తాను అని **నిర్ణయించుకున్నాను.** ఈ పనిలో మీరు నాకు సహాయపడండి. అది ఎలాగంటే పదిహేను - పదిహేను రోజుల పాఠ్యక్రమము గల ప్రజ్ఞాపాఠశాలలు మీ మీ క్షేత్రాలలో నిర్వహించటానికి ప్రయత్నించండి. నేనక్కడికి పాఠాలు చెప్పటానికి రాలేను. కానీ నా శక్తినిస్తాను, నా బుద్ధినిస్తాను, నా భావనలిస్తాను, నా ప్రాణశక్తినిస్తాను, నా జీవనీశక్తినిస్తాను. అందువల్ల ఈ పాఠశాల నుండి బయటకి వచ్చినవాడు చాలా మారిపోతాడు.

ఎన్ని పనులు చెప్పాను? మూడు. ఇంకొక పని చెప్పబోతున్నాను జాగ్రత్తగా వినండి. నేను ఒక యుద్ధాన్ని మొదలుపెట్టాను. దుష్ప్రవృత్తుల నిర్మూలన కొరకు యుద్ధము మొదలుపెట్టాను. సత్ప్రవృత్తుల సంవర్ధన కొరకు యుద్ధము మొదలుపెట్టాను. రామరాజ్య స్థాపన కొరకు యుద్ధము మొదలుపెట్టాను. లంకాదమనము కొరకు యుద్ధము మొదలుపెట్టాను. ఇది చాలా పెద్ద పని. ఇందులో కష్టాలు కూడా వస్తాయి. కానీ ఆ కష్టాలను మీ వరకు రానివ్వను. వాటినన్నింటినీ నా మీదే వేసేసుకుంటాను. రాణా సాంగా అనే అతను తన సైనికుల మీద ఎక్కడ కత్తివేటు పడబోతోందో గమనించి, అక్కడికి పరిగెత్తుకుంటూ వెళ్ళి ఆ దెబ్బను తనమీద తీసుకునేవాడు. వారందరిబదులు బల్లెములు, కత్తుల దెబ్బలు తను స్వీకరించేవాడు. ఈవిధంగా ఆయన అనేకులను రక్షించాడు. ఆయన శరీరం మీద ఎనభై దెబ్బలు తగిలాక మూర్ఛతో పడిపోయాడు, అప్పుడే తన పనిని ఆపాడు. నాకు ఎనభై దెబ్బలు తగిలేంతవరకు, ఏ బాధా మీ వరకు రానివ్వను. కష్టాలు వస్తే నా మీదకే వస్తాయి. పూర్వము కూడా అలాగే జరిగింది. శ్రీకృష్ణుడికి కష్టాలు వచ్చాయి, శ్రీరాముడికీ కష్టాలు వచ్చాయి. సీతాపహరణ జరిగింది. కానీ ఎవరికి ఏమైంది?

కానీ నా మీదకు ఇంకొక రకమైనటువంటి కష్టాలు రాబోతున్నాయి. దాని గురించి మీకు వివరంగా తెలియజేయదలుచుకున్నాను. కాలనేమి ఉత్పన్నము చేసినటువంటి కష్టములు ఇవి. **కాలనేమి రావణుడి కుటుంబీకుడు. అతడు అందరి బుద్ధిని భ్రష్టుపట్టిస్తాడని స్కంధ పురాణములో కథ వస్తుంది.** అతని అన్న కుంభకర్ణుడు. అతడు యోగమునభ్యసించాడు, తపస్సు చేశాడు. అతను ఆరు నెలలు మెలకువగా ఉండి ఒకరోజు మాత్రమే నిద్రపోవటానికి వరము

అడగాలనుకున్నాడు. కానీ కాలనేమి అతని బుద్ధిని ఎలా భ్రష్టుపట్టించాడంటే, కుంభకర్ణుడు ఆరు నెలలు పడుకుని, ఒక రోజు మెలకువగా ఉండేటట్టు వరమడిగేశాడు. అతనే కనుక ఆరు నెలలు మెలకువగా ఉండే వరము అడిగివుంటే, రావణాసురుడు మూలకి కూర్చుని ఉండవలసి వచ్చేది. ఇదేవిధంగా మారీచుడు కూడా తపస్సు చేశాడు. అతను స్వర్గము పొందాలనుకున్నాడు. కానీ, కాలనేమి అతని బుద్ధిని ఎలా భ్రష్టుపట్టించాడంటే, నేను స్వర్గం వెళ్ళాలి అని కోరుకోను, నేను బంగారులేడి అయిపోవాలని కోరుకుంటాను అని అనుకున్నాడు. ఎందుకంటే, మామూలు చర్మం ఉన్న లేడిని ఒక వేటగాడే వేటాడుతాడు, కానీ బంగారులేడిని వందమంది వేటగాళ్ళు వేటాడతారు. అందువల్ల అతను, పాపం ఛద్మవేషంలో ఎక్కడో మారుమూల దాక్కుని కూర్చునేవాడు. కానీ ఒక్కసారి అతను బంగారులేడిగా బైటికి వచ్చాడు. సీత కోరిక మేరకు, శ్రీరాముడు అతన్ని చంపేశాడు.

స్కంధపురాణంలోని కాలనేమి కథను నేను మీకు వినిపిస్తున్నాను. పూతనకు సంతానము లేదు. కాలనేమి ఆమెతో అన్నాడు, నీకు పిల్లలు లేరుకదా, నువ్వు మ్యాజిక్ మంత్రాన్ని తీసుకుని, శ్రీకృష్ణుడికి పాలివ్వు. నీ పాలు త్రాగగానే అతను తన తల్లిని మర్చిపోతాడు. నీ దగ్గరకే వచ్చేస్తాడు. కాలనేమి మాటలకి లొంగిపోయి, పూతన నాకు కొడుకు లేడు కదా, యశోద కొడుకుని తెచ్చుకుందాము అనుకుని వెళ్ళింది. కొడుకు దొరకలేదు కదా, చివరికి తన ప్రాణాల్నే ఇచ్చుకోవలసి వచ్చింది. శూర్పణఖతో కాలనేమి ఇలా అన్నాడు - నీవు పెళ్ళి చేసుకుంటావా? ఆమె, సరే అంది. కాలనేమి అన్నాడు - రాక్షసులు నల్లగా, మాంసం తింటూ, సారా త్రాగుతూ ఉంటారు, నిన్ను కొడతారు, తిడతారు కూడా, అందువల్ల నీకు ప్రపంచంలోనే అందరికంటే అందంగా ఉన్న పెళ్ళికొడుకుని చూపిస్తాను. నువ్వు వెళ్ళటమే ఆలశ్యం పెళ్ళైపోతుంది. పెళ్ళికొడుకు పేరు రాముడు. అతని తండ్రికి మూడు పెళ్ళిళ్ళు అయ్యాయి. రాముడికి రెండు పెళ్ళిళ్ళు చేయిద్దాం. సీత ఓ పక్కన పడివుంటుంది. నువ్వూ ఉంటావు. కానీ, రాజసింహాసనం మీద నువ్వే కూర్చుంటావు. నువ్వు తెల్లబడతావు, నీ పిల్లలు కూడా తెల్లగా ఉంటారు. శూర్పణఖ, కాలనేమి మాటలలో పడి, రామచంద్రుడి దగ్గరకు వెళ్లి, దుర్గతి పాలైంది. ఆమె బుద్ధిని కాలనేమి భ్రష్టుపరచాడు. అతను మంధర బుద్ధిని కూడా భ్రష్టుపట్టిచ్చాడు. అతను అన్నాడు - నేను భరతుడితో నీ పెళ్ళి చేయించేస్తాను. ఈ కైకేయి ఉన్నదే, అది చనిపోతుంది, ఆ తరువాత నువ్వే రాణివి అవుతావు, రాజ్యం ఏలుతావు. కానీ అందుకు నువ్వు ఒక పని చేయాలి- కైకేయి, భరతుడికి రాజ్యం వచ్చేటట్టుగా చూసుకోవాలి. మంధర బుద్ధిని అతను ఎంత భ్రష్టుపరచగలిగాడంటే, ఆమె కైకేయిని ఏదోవిధంగా, తన పని జరిగేటట్టు ఉపయోగించుకుంది. ఈవిధంగా అనేక విచిత్రవేషాలు వేసి అతను మంధరని సర్వనాశనం చేశాడు.

కాలనేమి యొక్క ఈ సంఘటనలు మీ అందరికీ వర్తిస్తాయి. నేను ప్రాణం కంటే ఎక్కువగా భావించే నా పిల్లలను, నా హృదయము యొక్క భాగాలను, వేరుచేయటానికి, వారి బుద్ధిని భ్రమింపచేయటానికి, ఒక కాలనేమి ప్రయత్నిస్తున్నాడు. గురువుగారు, అయితే మీకు చాలా నష్టం వస్తుంది కదా? రాదు నాయన, నాకేం నష్టం వస్తుంది! ఇప్పుడే ఈ పిల్లలు, పాడుతున్నారు కదా - " కోయీ సాథ్ న దే, తో అకేలా చల్ ". (ఎవరూ కూడా రాకపోతే, ఒంటరిగా వెళ్లు). ఒంటరిగానే నేను వెళ్ళిపోతాను. ఒంటరిగానే వామనుడు పృథ్విని కొలిచాడు. ఒంటరిగానే పరశురాముడు 21 సార్లు పృథ్వి భారాన్ని తగ్గించాడు. ఒంటరిగా నేనేమీ తక్కువవాడిని కాదు. కానీ నాకు నా పిల్లలంటే చాలా ప్రేమ. ఎవరైనా నా పిల్లల్ని, నా నుంచి లాక్కునిపోతే, దొంగిలించుకునిపోతే - ఇంటిలోని పిల్లల్ని ఎవరైనా తీసుకుపోతే, తల్లిదండ్రులకి దుఃఖం వస్తుంది కదా. అలాగే, ఒక కాలనేమి, నా నుండి నా పిల్లలను దూరం చేసేస్తే, వేర్పాటువాదిగా మార్చేస్తే నాకు చాలా దుఃఖం వస్తుంది. ఏ కాలనేమీ వారి బుద్ధిని భ్రష్టము చేయడుకదా అని, నా 24,000 పిల్లల గురించి నేను ఎప్పుడూ భయపడుతూంటాను. కాలనేమి వల్ల నాకు చాలా నష్టాలు వస్తాయి. నాకు అదే ఆందోళన తప్ప ఇంక ఏ ఆందోళనా లేదు. మిషన్ గురించి బెంగలేదు. చావు గురించి భయపడను. పని గురించి చింతించను. మిషన్ వృద్ధి చెందుతుంది, ఇంకా వృద్ధి చెందుతుంది. దాని గురించి ఆలోచించవలసిన అవసరం నాకు లేదు. పని ఎలాగో విస్తరిస్తుంది కద. గంగలో వరదలు వస్తూనే ఉంటాయి, ఆగవు కద. వాటిని ఆపలేము కూడా. మిషన్ గురించి సహాయపడమని నేనేమీ అడగటం లేదు. కాని ఎందుకు అంటున్నాను అంటే, మీరు లాభంలో ఉంటారు - మీరు నేతలౌతారు. సర్దార్ పటేల్, నెహ్రూ, జార్జ్ వాషింగ్టన్, అబ్రహం లింకన్ అయిపోతారు. నేతలు అవడం ఎవరికి ఇష్టమో, వారు ముందుకు రండి. నాతో అడుగులో అడుగు కలపండి, భుజముతో భుజము కలపండి. కలిసి నడవకపోతే, యోగ్యులైన వ్యక్తులుగా ఎలా అవుతారు?

ఈ రోజు ఇంక ఏమీ చెప్పదలుచుకోలేదు. **నా పిల్లలు, ఎవరినైతే నేను గుండెకి హత్తుకుని పెంచి పోషించానో, వారు నా**

**ఛాతి నుండి వేరు కాకూడదు.** మీరు నా ఛాతి నుండి వేరైతే, నాకు చాలా దుఃఖమొస్తుంది, చాలా కష్టం అనిపిస్తుంది. ఇంక దేనివల్లనూ నాకు కష్టం అనిపించదు, బాధ అనిపించదు. కానీ, ఈ చిన్ని చిన్ని పిల్లలు, ఎవరిమీద నాకు చాలా పెద్ద పెద్ద ఆశలున్నాయో, వారే నానుంచి విడిపోతే, వారే నాకు విరోధులైతే, నాకు చాలా బాధనిపిస్తుంది. కాలనేమిని నేను ఏమి అనగలను, అతడు కూడా భగవంతుని సృష్టే కద. అతనే లేకపోతే, లంక యొక్క సర్వనాశనం ఎలా జరిగేది? రావణాసురుడు, సీతను అపహరించకపోతే - అది కూడా కాలనేమి యొక్క మాయే - రావణ సహితంగా లంకను సర్వనాశనము చేయగలిగే ధైర్యం ఎవరికి ఉంటుంది? ఎక్కడెక్కడ కాలనేమి అడుగు పడినదో, అక్కడ హాహాకారాలు ఉద్భవించాయి.

అందువల్ల నేను చెప్పదల్చుకున్న, **నాలుగో విషయం** ఏంటంటే, నా యొక్క ఏ పిల్లవాడూ, నా ఛాతి నుండి వేరవకూడదు. ఏ దొంగైనా, ఏ బాబాజీయైనా, వీరిని తన సంచిలో వేసుకుని వెళ్ళిపోతే, నాకు చాలా బాధవేస్తుంది. నా ప్రియమైన పిల్లవాడు, నా నుంచి దూరమైతే అది ఎంత కష్టకరమైనదో మీరు ఊహించలేరు. మీరు నేతాగిరి చూశారు, జనతాపార్టీ ఎలా ముక్కలైందో చూశారు. ఎలా విబేధాలు సృష్టించబడతాయో చూశారు. మీకు ఇటువంటి సంఘటనలు తెలుసు. కానీ అందరూ కలిసి ఎలా ఉంటారో తెలియదు. ఒకటిగా ఎలా ఉండగలరో తెలియదు.

నాయనలారా! ఈ నాలుగు విషయాలు గుర్తుంచుకోండి.

నేను మొదట మీకు ఏం చెప్పానంటే, మీరు ఎలుగుబంట్లు, కోతుల రూపంలో ఉన్న దేవతలు.

రెండవది ఏం చెప్పానంటే, మీకు పేరు ప్రతిష్టలు ఇప్పించడానికి మీ విరోధులందరినీ చంపేశాను. మీ కొరకు రాజ్య సింహాసనము తయారుగా ఉంచాను. నీవు దానిని స్వీకరించు.

మూడవ విషయం ఏంటంటే, నీ వ్యక్తిగతమైన సమస్యలు, కష్టాల గురించి చింతించవద్దు. నీ వ్యక్తిగత సమస్యలను, కష్టాలను ఎవరు నివారిస్తారు? నా పుణ్యము, నా తపస్సు ఆ పని చేస్తుంది. చాలాకాలం క్రిందటినుంచి, నేను కూడబెట్టిన పుణ్యము, ప్రతివొక్కరికీ ఉపయోగపడుతుంది. కానీ కొంతమందికి ఉపయోగపడదు. నా పని ఆగేది కాదు, విస్తరిస్తూ ఉంటుంది.

మీరు కాలనేమి నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. దారి తప్పితే, నాకు బాధ వేస్తుంది. నేను ఎంతగానో ప్రేమించిన పిల్లవాడు ఎలా మారిపోయాడు!! ఎంత ప్రేమతో, నేను ఇతన్ని పెంచాను, చూడు, ఇప్పుడు అతను ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో! దొంగల మధ్య తిరుగుతున్నాడు. అడుక్కునేవాళ్ళ మధ్య తిరుగుతున్నాడు. ఎక్కడెక్కడో తిరుగుతూ పడరానిపాట్లు పడుతున్నాడు. మీరు ఇలా చేయవద్దు.

**ఈ నాలుగు విషయాలే మీకు చెప్పటానికి, వసంతపంచమి తరువాత మీ మధ్యకి వచ్చాను. ఈనాటికి ఇది చాలు. ఈ విషయాల గురించి మళ్లీ మళ్లీ ఆలోచించండి. మీ పనిని నేను చూసుకుంటాను. మీరు దేవతలని గుర్తుంచుకోండి - పేరు ప్రతిష్టలు, సింహాసనము పొందాలి - మీరు నేతలు అవ్వాలి. అంతేకాక, సంచి ఉన్న బాబాజీలతో జాగ్రత్తగా ఉండాలి. వారు సంచిలో మిమ్మల్ని వేసుకుని పారిపోవచ్చు. ఇక మీ నుంచి సెలవు తీసుకుంటాను.**

ఓం శాంతి ఓం శాంతి ఓం శాంతి.

# పరమ పూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
# పండిత శ్రీరామశర్మ ఆచార్య జన్మ శతాబ్దీసమారోహము

(వసంతపంచమి 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి వరకు)

కోట్లాది సంవత్సరాల క్రిందట, పృథ్వీ గ్రహ నిర్మాణం నుంచి 1985 సంవత్సరం వరకు గడిచిపోయిన కాలము మరియు నేడు చేయవలసిన పని గురించి విధివిధానాలు తెలుసుకుని పని చేయగలుగుతున్నాము. కానీ ఇక మానవజాతి, 2012 సంవత్సరం లోపల అందరికీ మార్గదర్శనము చేయదలచినవారు భవిష్యత్తు లక్ష్యమునుబట్టి నేటి కార్యక్రమాలను చేపట్టాలి.

# పరమ పూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
# పండిత శ్రీరామశర్మ ఆచార్య జన్మ శతాబ్దీసమారోహము

(వసంతపంచమి 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి వరకు)

మనమిప్పుడు ఓ అతి ముఖ్యమైన కార్యక్రమంలో పాలుపంచుకోబోతున్నాము. అది వసంతపంచమి, 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి వరకు జరుగబోయే పూజ్యగురుదేవుల 'జన్మ శతాబ్దీసమారోహం'. అయితే మనకు ముందు, జన్మదినము అంటే ఏమిటో తెలియాలి. జన్మదినము అంటే **సర్వత్రా వ్యాపించి వున్న అఖండ చేతనత్వము ఆ ప్రాణి శరీరం ద్వారా నేర్చుకోవలసిన, చేయదలచిన పనులు నెరవేర్చటానికి భౌతిక శరీరము తీసుకున్న రోజు.** అలా ప్రతి ప్రాణి - ఖనిజ, వృక్ష, జంతు, మానవుల - ఆత్మ (జీవన తత్త్వము - లైఫ్ ప్రిన్సిపుల్) కొంత విశిష్టమైన పుట్టక ముందే నిర్ధారించుకున్న జ్ఞానమును సముపార్జించుకునేందుకు అవతరిస్తుంది. అందుకే గురుదేవులు ఏమని చెబుతారంటే 'నేను అనేక జన్మలెత్తాను, అందులో ముఖ్యమైనవి కబీరు, రామదాసు, శ్రీరామకృష్ణపరమహంసగా తీసుకున్న జన్మలు' అని. అంటే ఈ మూడు జన్మల నడుమ గురుదేవులు కొన్ని జన్మలెత్తినా అవన్నీ ఈ మూడుజన్మలలో పనులు చేయటానికి కావల్సిన అనుభవాలను సమకూర్చుకోవటానికి సరిపోయాయి. **అందుచేత గురుదేవులకి అన్ని జన్మలూ ముఖ్యమైనవే. మనము ఆయన శిష్యులం కనుక మనకికూడా ముఖ్యమే.**

పుట్టినరోజునాడు ప్రతి ఒక్కరు తమ అనుభవాలను ఎంత పెంచుకున్నారు అనేది గమనించుకోవాలి. 'నేను ఇప్పటివఱకు ఇంత నేర్చుకున్నాను, ఇక రాబోయే సంవత్సరంలో ఈ లక్ష్యాన్ని చేరుకుంటాను అని నిర్ణయించుకోవాలి.' ఈనాడు మనిషి మనస్సుకిచ్చిన ప్రాముఖ్యత హృదయానికివ్వడంలేదు. హృదయంలోంచి వచ్చిన భావాలను అణగద్రొక్కుతున్నాడు. అందుకే గురుదేవులు- ఆత్మవిస్మృతి మన సమస్య అంటారు. అందుకు భావసంవేదనలు పెంచుకోవాలి.

ప్రతీ పుట్టినరోజు మన ఆత్మవిశ్లేషణ - ఆత్మసవరణ - ఆత్మనిర్మాణము - ఆత్మవికాసము ఎంత సాధించగలిగాము అన్నదానికి పరీక్షలాంటి రోజు. పరీక్షను విద్యార్థు లందరూ ఒకేరోజు వ్రాస్తారు. కనుక ఆ ప్రకారం మనందరి పుట్టినరోజుకంటే ఉపాధ్యాయుడు నిర్ణయించిన పుట్టినరోజు ముఖ్యము. **మన పుట్టినరోజు ఏదైనా, మన గురుదేవుల పుట్టినరోజునాటి లక్ష్యములే మనకీ వర్తిస్తాయి.** అందువల్ల ఈ శతాబ్దీసమారోహం అనేది, ఏ లక్ష్యమును ప్రపంచమునకు అందజేయటానికి గురుదేవులు పుట్టారో దాన్ని అందచేయటానికి వచ్చిన పరీక్షా సమయము. కనుక జన్మ శతాబ్దిసమారోహం చాలా ముఖ్యము. మనము గురుదేవులను, ఆయన లక్ష్యములను ఎంతవరకు అర్థము చేసుకుని దాన్ని ప్రపంచానికి ఆచరణగా అందజేశాము అనే పరీక్షా సమయము మనకు రాబోతోంది. **మానవత్వానికి, మానవశరీరధారికి పరీక్షాదినములు** జన్మ శతాబ్దీసమారోహము. ఒక సంవత్సరము ఈ పరీక్షా కాలము (వసంతపంచమి 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి), పరీక్ష ఆరోజు వ్రాసినా, దానికోసం ముందే సన్నద్ధమౌతాము కదా! అందుకు :

**2008 డిసెంబరు లోగా పూర్తి చేయవలసిన కార్యక్రమాలు :**

**1. యజ్ఞములు, జన్మదిన, వివాహదిన సంస్కారాలు :**

ప్రతీ గ్రామంలో పంచకుండీ గాయత్రీ యజ్ఞాలు నిర్వహించాలి. అవి పూర్తి అయ్యాక ఆ గ్రామాల అన్ని మండల కేంద్రాలలో నవకుండీ యజ్ఞాలు నిర్వహించాలి. మూడవ చరణంగా జిల్లా కేంద్రంలో మొదటి రోజు 10,000 మంది మహిళలతో కలశయాత్ర, రెండవరోజు ఉదయం 108 కుండీలతో గాయత్రి యజ్ఞం నిర్వహించాలి. ఈ నిర్వాహణకు ప్రతి గ్రామంలోనుంచి 108 మంది ఆ గ్రామంలోని నీరు, మట్టి తీసుకుని రావాలి. ఈ యజ్ఞాలలో జన్మదిన, వివాహదిన సంస్కారాలు సామూహికంగా తప్పనిసరిగా జరపాలి.

జన్మదిన, వివాహదిన సంస్కారాల ప్రాశస్త్యాన్ని అందరికీ అవగాహన అయ్యేలా వివరించాలి. యజ్ఞాలలో పాలుపంచుకున్న ప్రతి వ్యక్తి జన్మదిన, వివాహదిన తేదీలు తమ వద్ద భద్రపరచి, ఆయా తేదీలలో వారిని సంపర్కంచేసి సంస్కారాలు జరపాలి. వాటి వివరాలను గాయత్రి చేతనా కేంద్రానికి, అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018. ఫోన్:040–23700722, 32986922, 09392506888, E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com కు అందజేయగలరు.

**2. క్రాంతిధర్మీ సాహిత్యమును (KDS) చదివి, ఇతరులకి చెప్పి, వారిచే చదివించాలి :**

క్రాంతిధర్మీ సాహిత్యం (KDS) లోని 20 పుస్తకాలు, ముఖ్యంగా ఈ క్రింద ఇవ్వబడిన 8 పుస్తకాలను బాగా చదివి, హృదయంగమం చేసుకుని, మరో పదిమందికి అందులోని విషయాలను చెప్పి, వారి చేత చదివించి, పరస్పరం చర్చించుకోవాలి.

1. 21వ శతాబ్ది-ఉజ్వల భవిష్యత్తు - మొదటి భాగము - KDS 01
2. 21వ శతాబ్ది-ఉజ్వల భవిష్యత్తు - రెండవ భాగము - KDS 02
3. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - మొదటి భాగము - KDS 03
4. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - రెండవ భాగము - KDS 04
5. పరివర్తన యొక్క గొప్ప క్షణములు - KDS 06
6. జీవన సాధన యొక్క బంగారు సూత్రములు - KDS 07
7. జీవన దేవత యొక్క సాధన మరియు ఆరాధన - KDS 19
8. ఆదిశక్తి గాయత్రి సమర్థ సాధన - KDS 14

21 వ శతాబ్దంలోని ఈ మూడు సంవత్సరాల కాలంలో ఖచ్చితంగా గురుదేవులు చెప్పిన మార్పులు వచ్చితీరుతాయి. అనేక పెనుమార్పులొస్తాయి. భౌతికయంత్రాలు వస్తువులను అందించినదానికంటే తొందరగా మనిషి ఇతరులకు తన ఆలోచనలను అందజేయగలడు. కాబట్టి ఆలోచనలకు సంబంధించి 'క్రాంతిధర్మీ సాహిత్యపు' భావాలను ప్రజలందరికి అందజేయాలి. వీటిద్వారా సమాజంలో మార్పు వస్తుంది. రాబోయే మార్పు ఏమిటంటే ***వైజ్ఞానిక ఆధ్యాత్మికత'***. దీని అర్థము ఏమిటంటే నేడున్న భౌతిక విజ్ఞానము(సైన్స్) పోయి ఆ స్థానంలో ఆధ్యాత్మికతే విజ్ఞానముగా వస్తుంది. నేడున్న సైన్స్ పదార్థవిజ్ఞానంగురించే చెప్తున్నది. కానీ ఈనాడు మెల్లిమెల్లిగా సైకాలజీ, పారాసైకాలజీ, సైకోసామాటిక్ మెడిసిన్ మొదలగు విషయములు

కూడా విజ్ఞాన పరిధిలోకి వస్తున్నాయి. ఇవి ఆధ్యాత్మికతలోని మొదటి చరణములు. తర్వాత చేతనత్వ విజ్ఞానము ప్రపంచం మీద ఆధిపత్యం వహిస్తుంది.

ఆధ్యాత్మికవిజ్ఞానము = చేతనత్వవిజ్ఞానము + పదార్థ విజ్ఞానము.

మీట నొక్కితే బల్బు వెలగాలి. వెలగకపోతే తప్పెక్కడుందో తెలుసుకుంటాము కదా! అయితే విద్యుశ్చక్తి ప్రవాహం లేకపోయి వుండవచ్చు లేదా తప్పు మీట నొక్కి వుండవచ్చు లేదా బల్బు మాడిపోయివుండవచ్చు. అయితే చేతనత్వము అఖండంగా నిరంతరం ప్రవహిస్తుందిగనుక లోపము అక్కడ లేదు. చేతనత్వశక్తికి ఆధారమైనవి దేవాలయములు. దేవాలయములు చేతనత్వవిజ్ఞానంగురించి చెప్పకుండా, కోరికలు తీర్చుకునే కేంద్రాలుగా మారిపోయాయి. చేతనత్వశక్తిని వుపయోగించుకుని మనిషి తనకు కావల్సినది తన దగ్గరకు తెప్పించుకోవాలి. ఎలాగైతే

**1. పదార్థ జగత్తు :** ఒకే రకమైన పదార్థములు అన్నీ ఒక దగ్గరకు చేరుతాయి(ఉదాహరణకు ఖనిజాలు). ఆ దగ్గరకు చేర్చే చేతనత్వమును **'పరశువేది'** అంటారు.

**2. వృక్ష జగత్తు :** వృక్షజగత్తుకి సంబంధించిన వనరులు దాని దగ్గరకే తెప్పించే చేతనత్వమును **'కల్పవృక్షము'** అంటాము.

**3. జంతు జగత్తు :** జంతుజగత్తులో తమకు కావలసిన వస్తువులను అవే వెళ్ళి సమకూర్చుకుంటాయి. దీనికి దోహదపడే చేతనత్వమును **'కామధేనువు'** అంటారు.

**4. ప్రజ్ఞా జగత్తు :** ఈ మూడు శక్తులకీ పైనున్న శక్తిని, దాని నియమాలను మనము నేర్చుకోవాలి. శ్రీ రమణ మహర్షి - నేను ఆత్మని, సాయి - శ్రద్ధ-నిష్ఠ, శ్రీరామకృష్ణ పరమహంస - దేవతలతో సంబంధం పెట్టుకోవటం, మేడమ్ బ్లావట్స్కీ - సృష్టి యొక్క పరిణామక్రమము, శ్రీ శ్యామాచరణ లాహిరీ మహాశయా ఆరు సంవత్సరాలలో క్రియా యోగమునందజేశారు, అరవిందో - అతిమానసచేతనత్వము అన్నదాన్నే పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య - ప్రజ్ఞా జగత్తు అన్నారు; దీన్ని సాధించటానికి సాధన చేసే వ్యక్తులలో వచ్చే మార్పునే గురుదేవులు **'విచారక్రాంతి'** అన్నారు.

పై మూడు (పదార్థ జగత్తు, వృక్ష జగత్తు, జంతు జగత్తు) కోరుకుంటే, వ్యక్తి ఆ స్థాయిలోనే వుంటాడు. దానికి పైనున్న 'ప్రజ్ఞా' స్థాయిని కోరుకుంటే మిగతా మూడు వాటంతటవే సాధకునికి సమకూరుతాయి. **ఆ స్థితిని గురుదేవులు యుగేచ్ఛ-ప్రతిభా పరిష్కారం-KDS 3, 4 పుస్తకాలలో వివరించారు.**

**3. గాయత్రీ జప అనుష్ఠానము గాయత్రీ నవరాత్రులలో (అంటే ప్రతి నెలలోని 1 - 9,11 - 19,21 - 29 తేదీలలో):**

గాయత్రీ మంత్రము చేతనత్వము యొక్క ఫార్ములా. సూర్యుడు, నీరు పరిణామక్రమములో బీజానికి ఎలా శక్తిని అభివృద్ధి చేస్తుందో తెలుసుకోవాలి. ఇది ధర్మానికి, ఆధ్యాత్మికతకు ఆధారం కాదు, సంపూర్ణ జ్ఞానాన్నిచ్చేది. ఇది మానవజాతికి తెలియాలి. తన కారణ శరీరము (కాజల్ బాడీ) తెలియాలి.

జీవించే విజ్ఞానము అందరికీ తెలియాలి. వాతావరణములో ఎవరికి ఏది కావాలో దానిని పొందడానికి యజ్ఞవిధానమును తెలుసుకోవాలి. ప్రతి పొలిటికల్ యజ్ఞా మినిష్టర్ రాష్ట్రానికి, ఎవరికి ఏ యజ్ఞము కావాలో వారికి తగిన యజ్ఞ-విధానాలు అందజేయాలి. గాయత్రి నవరాత్రులలో సహస్ర గాయత్రి (రోజుకు పది మాలలు) చేసేవారిని లక్ష మందిని తయారు చేయాలి. వారు ఏ గురువునైనా నమ్మవచ్చు, ఎవరైనా కావచ్చు కానీ రోజూ క్రమము తప్పకుండా జపము చేయవలెను. వీరు ఒక రూపాయి లేదా, వారి ఒక రోజు

జీతము, లేదా తమకు తోచినంత అంశదానముగా జపముతోపాటు పక్కకు పెట్టాలి. **అంశదానము ఇవ్వలేకపోయినా జపము ఒక్కటే చేయవచ్చు.** ఇలా చేస్తే ఆ పది రోజులలో 100 కోట్ల జపము పూర్తి అవుతుంది. **ఇలా పది మాలలు లేక ఖచ్చితంగా ఒక గంట (ఇక్కడ జప సంఖ్య కాదు, కాలము ముఖ్యము) జపము** చేసే వారి పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబరు వారి వారి ప్రాంతాలలోని టౌన్ కన్వీనర్‌లకు, వారు మరల డిస్ట్రిక్ట్ కన్వీనర్‌లకు, వీరు స్టేట్ కన్వీనర్‌లకు అందజేయగలరు. వీరు వాటి వివరాలను గాయత్రి చేతనా కేంద్రానికి, అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018. ఫోన్:040−23700722, 32986922, 09392506888, E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com కు అందజేయగలరు.

**4. జీవన-దేవతా మందిరాల నిర్మాణం :** క్రాంతి ధర్మీ సాహిత్యములోని ఈ క్రింది పుస్తకాలు జీవన-దేవత సాధనా మందిరాల నిర్మాణమునకు ఆధారం.

1. పరివర్తన యొక్క గొప్ప క్షణములు - KDS 06
2. జీవన సాధన యొక్క స్వర్ణిమ సూత్రాలు - KDS 07
3. జీవన దేవత యొక్క సాధన మరిము ఆరాధన - KDS 19
4. ఆదిశక్తి గాయత్రి సమర్థ సాధన - KDS 14

దేవాలయాలు కోరికలు తీర్చే కేంద్రాలుగా కాక **చేతనత్వశక్తిని ఉపయోగించగలిగే కేంద్రాలు.** ఆ చేతనత్వ శక్తిని ఉపయోగించుకుని ప్రజ్ఞా స్థాయికి వెళ్ళగలగాలి. వారినే పూజ్య గురుదేవులు ప్రజ్ఞా పుత్రులు, యుగశిల్పులు అన్నారు. అటువంటి శక్తిని ఇవ్వగలిగే జీవన-దేవత సాధనా మందిరాలను ప్రతి జిల్లాలోనూ నిర్మించాలి. ఈ దేవాలయాలలో పురోహితులు గాయత్రిని ఒక దేవతగా కాక **జీవనశైలిని సక్రమ రీతిలోకి మార్చగలిగే శక్తిగా** చెప్పగలిగేవారై ఉండాలి. కోరికలు తీరాలనుకునేవారు కేవలం ప్రదక్షిణలు చేస్తే చాలు. ఉపాసన చేయదలచుకుంటే పంచోపచారపూజ సరిగ్గా చేయాలి. అంటే గంధము, అగరబత్తీ మొదలగువాటి లక్షణములను జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలి. (పూజ్య గురుదేవుల **ఉపాసనా - సమర్పణ యోగము** ఆధారంగా)

మన 1008 ప్రజ్ఞామండలాలు క్రియాశీలమై అవి అన్నీ జీవన-దేవతా కేంద్రాలుగా మారి వ్యక్తిని నరపశువు స్థాయి నుంచి నరనారాయణుడిగా మారటానికి తోడ్పడాలి.

ప్రపంచమంతటా ప్రస్తుతం ఉన్న ఘోరపరిస్థితులను క్రాంతి ధర్మీ సాహిత్యపు భావాలు, గాయత్రి మంత్ర శక్తి, జీవన దేవతా మందిరాలు మార్చివేస్తాయి. **మనము చేయవలసినదల్లా ఈ విషయం పదిమందికి తెలియజేయటం.**

గురుదేవుల జన్మ శతాబ్దీసమారోహమునకు(వసంతపంచమి 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి) ముందే **మనము స్వయంగా మారుతూ** ప్రపంచమును మార్చాలి. ప్రయత్నము మనది, శక్తి పూజ్య గురుదేవులది. ('దేవత్వమును వికసింపచేసుకోండి - కాలనేములు కాకండి' అనే పూజ్య గురుదేవుల సందేశాన్ని మళ్ళీ మళ్ళీ చదవండి.) జీవన-దేవతా సాధన ద్వారా మనము ప్రపంచములో అందరిలో ఉన్న జీవనీశక్తిని ప్రకటించగలిగే వారిగా (గయాన్ త్రాయతీ ఇతి గాయత్రి)గా మారాలి. ఇదే గురుదేవుల లక్ష్యం. జన్మ శతాబ్దీ సమారోహం నాటికి మనందరం సమిష్టిగా గురుదేవుల ఆదేశాలను

సాకారం చేద్దాం.


**5. దేవసంస్కృతి విశ్వవిద్యాలయం :** ఈ విశ్వవిద్యాలయం గురించి, అందలి బోధనా విషయక వివరాలు విస్తృతంగా ప్రచారం చేస్తూ అందులో చేరగలందులకు అందరినీ ప్రోత్సహించాలి.

మే ఒకటి నుండీ కౌంట్ డౌన్ ప్రారంభిస్తే ఇక జన్మ శతాబ్దీసమారోహమునకు (మే 1st 2008 నుండి ఫిబ్రవరీ 7th 2011) 1013 రోజులే ఉన్నవి. ప్రతిరోజూ ఇక మిగిలి ఉన్న రోజులను గుర్తుంచుకుని పనిచేయండి.

**పూజ్య గురుదేవుల మరియు వందనీయ మాతాజీ ఆశీస్సులతో ఉద్యమిద్దాం**

**జై మహాకాల్**

**21వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు**



పరమ పూజ్య గురుదేవులు
పండిత శ్రీరామశర్మ ఆచార్య





పరమ వందనీయ
మాతా భగవతీ దేవి శర్మ

## పరమ పూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్య జన్మ శతాబ్దీసమారోహము.

(వసంతపంచమి, 2011, ఫిబ్రవరి 8 నుండి జనవరి 28, 2012 వసంతపంచమి వరకు)

సమారోహము మొదలు అవ్వటానికి మిగిలి ఉన్న రోజులు

ఈ మూడు సంవత్సరాలలో ఆదరణీయ డా. ప్రణవ పాండ్యా గారు 30 సంవత్సరాల పని జరగాలని సంకల్పించారు.
మనమందరమూ కూడా అందులో భాగస్వాములమే

## గాయత్రీ మంత్రము – చాలీసా – చిత్రావళి

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

కామధేను తుమ సురతరు ఛాయా, నిరాకార్‌కీ అధుభుత్ మాయా

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

జానత తుమహి తుమహి హై జాయీ, పారస పరసి కుధాతు సుహాయీ

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

సృష్టి బీజ జగ జనని భవానీ, కాళరాత్రి వరదా కళ్యాణీ

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

జాపర కృపా తుమ్హారీ హోయీ, తాపర కృపా కరే సబ్ కోయీ


ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

అష్ట సిద్ధి నవ నిధికే దాతా సబ్ సమర్ధ గాయత్రీ మాతా

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

# ఉద్ధారకర్త్రి – జనని

## కామధేను తుమ సురతరు ఛాయా, నిరాకార్‌కీ అధుభుత్ మాయా



# 7. ఉద్ధారకర్త్రి జనని

జీవితములో కష్టాలకూ, ఇబ్బందులకూ కొరత లేదు. మనిషికి రాబోయే రోజుల్లో కష్టాలు వస్తూనే ఉంటాయి. వీటిలో కొన్ని బాధలను వదిలించుకొనుట అసాధ్యమని అనిపిస్తాయి. మనిషి తన కొద్దిపాటి సామర్థ్యమును పరిస్థితుల భయంకరత్వముతో పోల్చుకున్నప్పుడు ధైర్యము జారిపోతుంది. కళ్ళముందు నిరాశతో కూడిన అంధకారము కన్పిస్తుంది. ప్రపంచములో సహాయపడేవారు ఎవరూ కనపడరు. భయంకర పరిస్థితులు తొలగేదారి కనపడదు. అటువంటి పరిస్థితులలో ఎవరైనా హృదయ పూర్వకంగా మాతను పిలిస్తే, మొసలి బారి నుండి గజరాజును రక్షించుటకై వట్టి చేతులతో పరుగెత్తి వెళ్ళిన భగవంతుని వలే సహాయం చేయుటకు మాత తప్పక వస్తుంది. ద్రౌపది మానము కాపాడుటకై చీర ఇచ్చే శక్తి మాత వద్ద ఉన్నది.

ప్రపంచమును భవసాగరమని అన్నారు. దానిలో అదునుచూచి ఒడిసిపట్టుకునేందుకు సిద్ధంగా ఉన్న మొసళ్ళు, తిమింగిలాలకు కొదవలేదు. అవకాశం దొరకగానే కాలు పట్టేసుకొని, బొట్టు బొట్టూ రక్తం పీల్చేస్తాయి. ఈ మహామొసళ్ళ నుండి రక్షించుకొనే ప్రయత్నం మనుష్యులు చేస్తారు. అనేక సార్లు తమ ప్రాణరక్షణ కూడా చేసుకుంటారు. ఒక్కొక్కసారి ఏమవుతుందంటే చేతులు, కాళ్ళు ఉబ్బిపోతాయి. నిరాశ, కింకర్తవ్య విమూఢత ఆవరిస్తాయి. అటువంటి స్థితిలో మునిగి పోకుండా మాత యొక్క కరుణ కాపాడుతుంది. ఆమె భుజాలలో ఎంత సామర్థ్యమున్నదంటే భవసాగరము నుండి తన భక్తులను బయటపడేస్తుంది. మొసళ్ళు, తిమింగిలాల బారినుండి వారి ప్రాణాలను కాపాడగలుగుతుంది.

మనిషి బలము పరిమితము. దానితో అతడు కొంతవరకు పనిచేయగలడు. ఏదో కొంత సాఫల్యమును పొందగలుగుతాడు. కానీ అతనికి గాయత్రీ మహాశక్తి బలము ప్రాప్తిస్తే, రాముని సహాయముతో లంకను నాశనం చేసిన వానరుల వలే అతని సాహసము, బలము అనేక రెట్లు పెరిగి దుస్తరము, కఠినము అనదగిన పని స్వల్ప ప్రయత్నంతో సులువుగా అయిపోతుంది. దేవి ప్రసన్నమై స్వయముగా తనను ఒడిలోకి తీసుకున్నది, ఆపదల నుండి కాపాడింది అని అతనికి అనుభవమవుతుంది.

ఉద్ధరించేటటువంటి మాత, తన భక్తులను మునిగిపోనివ్వదు. ఆమె శరణుజొచ్చిన వారినందరినీ ఒడ్డుకు చేరుస్తుంది. సంసార సాగరము నుండి సులువుగా తరించుటకు మాత శరణాగతికి మించిన మార్గము మరొకటి లేదు. ఎవరు మాత యొక్క చేయి గట్టిగా పట్టుకున్నారో వారు పతనపు గోతిలోకి పడరు. అతడు ఒడ్డుకే చేరుకుంటాడు.

# ఉన్నతి మార్గము

**జానత తుమహి తుమహి హై జాయీా, పారస పరసి కుధాతు సుహాయీా**



# 11. ఉన్నతి మార్గము

ప్రాణి యొక్క స్వాభావిక ధర్మము ఉన్నతిని పొందుట, అభివృద్ధి చెందుట, పురోగమించుట, వికసించుట. ఆత్మ యొక్క ఆకలి కారణంగానే మనిషి విభిన్న దిశలలో వికాసం చెందుతాడు. ఆహారము, వస్త్రములు, ఇల్లు, విశ్రాంతి వంటి కనీస సౌకర్యాలు లభిస్తే ఏ వ్యక్తి అయినా హాయిగా జీవిస్తాడు. కానీ ఇంతమాత్రముతో ఆత్మ సంతోషము కలగదు. జీవితంలోని విభిన్న దిశలలో ఉన్నతి సాధించాలని మనుష్యులందరూ అభిలషిస్తారు. ఆ ఆకాంక్షపూర్తికానిదే ఆంతరంగిక శాంతి లభించదు.

ఉత్థానానికి అనేక సోపానాలు ఉన్నాయి. వాటిని అధిరోహిస్తూ ప్రాణి ఆత్మోత్థానము వరకు చేరుతాడు. శారీరిక, ఆర్థిక, బౌద్ధిక, కుటుంబ, దాంపత్య ఉన్నతి పొందుతూ మనిషి కీర్తి, ప్రతిష్ట, ఆదరము, నేతృత్వము, సుఖసౌకర్యాలకు అధికారికాగలడు. ధార్మిక, పారమార్థిక, ఆధ్యాత్మిక ఉన్నతి వైపు పురోగమిస్తే సత్వగుణము, దివ్యతత్త్వముల ప్రాప్తి కలుగుతుంది. భౌతికంగా, ఆత్మికంగా రెండు దిశలలో మానవుడు ఎప్పుడు ముందుకు వెళ్తాడో అప్పుడు అతని ఉన్నతి సర్వాంగపూర్ణము అనబడుతుంది. దీనికి ప్రాపంచిక యోగ్యతలు, సామర్థ్యం కూడా ఉండాలి. సమర్థుడు త్యాగి కాగలడు. అభావగ్రస్థుడు, దీనుడు-హీనుడు త్యాగి కాలేడు. త్యాగములోని ఆనందం పొందలేడు.

ప్రాపంచిక ఉన్నతికి వలెనే ఆత్మిక ఉన్నతికి కూడా అనేక మెట్లు ఉన్నాయి. ఈ మార్గంలో ముందుకు వెళ్ళేకొద్దీ అనేక దివ్య సంపదలు లభిస్తాయి. ఆత్మిక క్షేత్రంలోని సంపదలు ఎంత గొప్పవంటే వాటితో పోల్చినప్పుడు ప్రపంచంలోని అన్నింటికంటే పెద్ద సుఖం, వైభవం కూడా తుచ్ఛమని తెలుస్తుంది. ఆ ఉన్నతి పథము పై మానవుడు తన బలముచేతనే సోపానాలు అధిరోహించలేడు. కానీ మాత సహాయముతో ఈ శ్రేష్టమైన యాత్ర సరళమవుతుంది. మాతకృప, సహాయము, ప్రేరణతో సాధకుని ఉత్సాహము పెంపొందుతుంది. దారిలో కష్టాలకు భయపడే బదులు, వాటికి ఎదురీదే సాహసం ఉత్పన్నమవుతుంది.

ఎత్తు ఎక్కుట కష్టము. నిశ్చయముగా దానిలో తగినంత శ్రమ కలుగుతుంది. ఉన్నతి సాధించాలంటే ఎంతో ధైర్యము, సాహసము వుండాలి. ఈ కాఠిన్యానికి అనేక మంది సాధకులు జారిపడతారు. కానీ మాత ఎవరిని వీపు తడుతుందో వారికి, సాఫల్యపు దిశలో రోజురోజుకు అధిక ప్రకాశం, లక్ష్యప్రాప్తి కలుగుతాయి. అతడు ప్రాపంచిక, ఆత్మికమనే రెండు దిశలలో ముందుకు సాగుతాడు.

# ప్రారబ్ధపరివర్తనము

**సృష్టిబీజ జగ జనని భవానీ, కాళరాత్రి వరదా కళ్యాణీ**



# 13. ప్రారబ్ధ పరివర్తనము

ప్రారబ్ధము చాలా ప్రబలము. బ్రహ్మ ఏ విధానము ఎవరికి వ్రాశాడో దానిని తొలగించుట, తుడిచివేయుట ఎవరి వశములోనూ లేదు. పాండవులు శ్రీకృష్ణుని వంటి సహాయకుడు ఉన్నా జీవితమంతా నానాప్రకారములైన దు:ఖాలు సహించవలసి వచ్చింది. నలదమయంతులు, హరిశ్చంద్రుడు, దశరథుడు, విక్రమాదిత్యుడు మొదలైన మహాపురుషులు ఎదుర్కొన్న ఆపదలను వారి యొక్క బలవంతులైన సహాయకులు కూడా తొలగించలేకపోయారు. కర్మరేఖ యొక్క స్థిరత్వాన్ని చూసి సూరదాసు ఇలా అంటాడు.

కరమగతి టారే నాంహిటరై ।

గురు వశిష్ఠపండిత బడ జ్ఞానీ, రచి పచి లగన ధరై।

పితా మరణ ఔర హరణ సియా కో వన-వన విసత పరై।


పూర్వ సంచిత కర్మల కారణంగా ఏ మంచి-చెడు ప్రారబ్ధంగా మారిందో అది అనుభవించే తీరాలి. ఎంతటి సాధువు సత్పురుషుడు, సజ్జనుడు శుభకర్మలు చేసేవాడు అయినా అతడు గతంలో చేసిన కర్మలు ప్రారబ్ధరూపంలో ఎదురైనపుడు దాని పరిణామం అనుభవించే తీరాలి. వర్తమానంలోని పుణ్యము, తపస్సు, శుభకర్మల ప్రతిఫలము ముందు ముందు పరిపక్వమైనప్పుడే లభిస్తుంది.

అయినప్పటికీ మాత కృపతో కఠిన ప్రారబ్ధములు కూడా సవరించబడతాయి. అత్యంతదుస్తరము, సహించలేని కష్టముల యాతన కూడా తేలికయై సులువుగా దాటిపోతుంది. అనేకసార్లు దట్టమైన మబ్బులు కమ్మి వాటిలో నీరు నిండి వుంటుంది. అవి కురిస్తే జడివానగా కురవవచ్చు, ఒకవేళ ఏదైనా పెద్దగాలి అదే సమయంలో వీస్తే దట్టంగా వున్న మబ్బులు కూడా చెదిరిపోయి ఏవో కొద్దిపాటి చినుకులు మాత్రం పడతాయి. మానవుని అదృష్టమేమిటంటే ఇదే విధంగా మాత యొక్క కృపతో అనేకసార్లు దుస్తర ప్రారబ్ధ వశమున ఎంతో పెద్దదిగా కనపడిన కష్టము కూడా తప్పిపోయి దానిలో ఒక అంశము మాత్రమే అనుభవించవలసి వస్తుంది.

సంపూర్ణంగా ప్రారబ్ధపరివర్తన అనేది అసంభవం, కానీ మాత కృపతో దానిలో అనేక మార్పులు వచ్చి పరివర్తన జరుగుతుంది. అవి భవిష్యత్తులో అనుకూలంగా, భాగ్యంగా మారవచ్చు. మాత సాధకుని నుదుట భాగ్యరేఖలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తున్నట్లు, ముందు నిర్ధారించబడిన ప్రారబ్ధములో పరివర్తన చేస్తున్నట్లు, ప్రక్కనున్న చిత్రములో చూడవచ్చు.

# అదృశ్య సహాయత

**జాపర కృపా తుమ్హారీ హోయీూ, తాపర కృపా కరే సబ్ కోయీూ**



# 19. అదృశ్య సహాయత


మానవుడు పొందిన ఉన్నతికి, సుఖసౌభాగ్యాలకు కావలసిన సహాయసహకారాలు శరీరం ద్వారా మాత్రమే కాక, బయటనుండి కూడా కావలసిఉంటుంది. బాహ్య సహాయము ఏ స్థాయిలో లభిస్తుందో అంతే త్వరగా ఎత్తుకెదుగుతాడు. ఒంటరివ్యక్తి శక్తి పరిమితమవుతుంది. అందరి నుండి అన్ని విధాలా సహాయం లభిస్తే అతడు సాఫల్యపు అంచులు అందుకుంటాడు.

కొన్ని సహాయాలు ప్రత్యక్షముగా, కొన్ని అప్రత్యక్షముగా అందుతాయి. ప్రత్యక్ష సహాయము తెలియుట వలన సహాయము చేసిన వ్యక్తి విలువ, ప్రాధాన్యత అందరూ తెలుసుకుంటారు. ఎందుకంటే దానిని ప్రత్యక్షంగా చూశారు కాబట్టి. కానీ అప్రత్యక్ష సహాయము కళ్ళతో చూడలేము. అది ఏదో ఒక కారణంచేతనో లేక దేని ద్వారానో లభించి వుంటుంది. మనము దాని విలువ, ప్రాధాన్యత తెలుసుకోలేనప్పటికీ దాని మహత్వము మాత్రము అసాధారణము. దైవీ సహాయము లభించుట ఆగిపోయినప్పుడు తమకు అదృష్టము లేదని ప్రబల పురుషార్థము కూడా నిరర్ధకమై పోవుచున్నదని అనేకమంది అనుకుంటారు. అటువంటి పరిస్థితులలో, అదే యోగ్యతలతో, అదే స్థానంలో అనేకమంది ఎక్కడున్నారో అక్కడే హీనావస్థలో పడివుంటారు.

దైవీ సహాయము లభించినప్పుడు ఒక విచిత్ర సదవకాశము ప్రాప్తించి, మన ప్రయత్నము యొక్క ప్రాముఖ్యతే లేకపోవటాన్ని గమనిస్తాము. ఆ సందర్భంలో ఒక మనిషి విశేష రూపంలో సఫలత, లాభం, సౌభాగ్యం ప్రాప్తించుకుంటే (దేనికోసమైతే అనేక మంది అశ్రులుచాస్తూ వుంటారో), ఆ లాభము దైవీ సహాయము వలన ప్రాప్తించిందని తెలుసుకోవాలి. అప్పుడు దైవీ అనుకూలతవుంటే మట్టే బంగారమవుతుందనే సూక్తి చరితార్థమవుతుంది.

ప్రారబ్ధము, భాగ్యము, విధి విధానము, ఈశ్వరేచ్ఛ, దైవీ సహాయము ఇవన్నీ మన మంచీ చెడూ కర్మలతో ముడిపడివున్నవి. గాయత్రీ తపస్సు వలన, పాత - కొత్త సుకృతాలు శీఘ్రంగా పాకానికి వస్తాయి. తరువాత ఎప్పుడో లభించవలసిన లాభము అప్పటికప్పుడే లభిస్తుంది. తపస్సు యొక్క అగ్నిలో అనేక పాపాలు, దౌర్భాగ్యాలు మాడి మసైపోతాయి. ముందుకువెళ్తున్న సాధకులకు అనేకసార్లు ఆకస్మిక సహాయాలు లభించడం చూస్తాము. అటువంటప్పుడు మాతయే కనపడని లోకాలనుండి ఆ సాధనలు, సౌకర్యాలు పంపిందని తెలుసుకోవాలి.

# అష్టసిద్ధి నవనిధికే దాతా ।
# సబ సమర్ధ గాయత్రీ మాతా ॥




నీవు భక్తులకు ఎనిమిది రకాల సిద్ధులను (అణిమా, లఘిమా, గరిమా, ప్రాప్తి, ప్రకామ్య, వశితా, శ్రుత, దృష్టశక్తి ప్రేరణా) అట్లే తొమ్మిది నిధులనూ (శంఖ, మకర, కచ్ఛప, పద్మ, మహాపద్మ, ముకుంద, కుంద, నీల, చర్యా) ప్రసాదించుటలో సమర్ధుడవు.


THE SCIENCE AND TECHNOLOGY OF LIVING
Phones : (0133)2460866, 2461955, 2460309
http://www.awgp.org, http://www.gayatripariwar.org
http://www.dsvv.org http://akhandjyoti.org

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5.సత్యయుగ పునరాగమనము (సత్యుగ్ కీ వాపసీ)
6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7.జీవన సాధన యొక్క బంగారు సూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభావంతులకు మహాకాలుని పిలుపు (మహాకాల్ కా ప్రతిభావోం కో ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నూతన సృష్టికి మహాకాలుని ప్రణాళిక (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలు - రేపటి సమాధానాలు (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. సృష్టికర్త పరమ ప్రసాదం - ప్రఖర ప్రజ్ఞ (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆదిశక్తి గాయత్రీ సమర్థ సాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)
15. చదువే కాదు - విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తారమైన రూపము (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగరణోద్యమం (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయ దానమే యుగ ధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)

